©
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
©
సపరివార పత్రిక
స్వాతి






# 25.9.2015 సంచిక విశేషాలు

## స్పెషల్ ఫీచర్స్

» **క్లిష్టపరిస్థితిని ఇష్టంగా... :** ఆమె ఓ సుమధుర గాయని. అందరూ ఇష్టంగా గాన కోకిల అని అభివర్ణిస్తూ ఉంటారు. ఆమే పి.సుశీల. ఆ సుమధుర గాయని తనకు ఏ క్లిష్టపరి స్థితి ఎదురైనా దాన్ని ఇష్టంగా భావిస్తానని చెప్తున్నారు. ఇంకొన్ని విషయాలనూ మనతో పంచు కున్నారు. మరి ఆమె అంతరంగంలో ఉన్నదేంటో చూడండి.

» **మగవారూ చేయాల్సిందే... :** ఇంటి పనులు కేవలం ఆడవాళ్ళే చేయాలంటే అంగీ కరించే రోజులు కావివి. మగవాళ్ళూ చేయాల్సిందే. మరి ఆ తీరేంటో ఓ లుక్కేయండి.

» **చరాచరాలు చెబుతున్నాయ్ :** అన్ని జీవులకూ సమప్రాధాన్యత కల్పిస్తేనే మనమూ సంతోషంగా జీవించగలుగుతాము. ఈ లోకంలో కేవలం మనమే ఉండాలనుకుంటే పతనం ఆరంభమైనట్టే. మన చుట్టూ ఉన్న జీవుల్లో ఈ వారం ఊసరవెల్లి, ముంగీస తమ జీవితాల ద్వారా గొప్ప విషయాలను చెబుతున్నాయి. అదెలాగో చదవండి.

» **నదుల అనుసంధానం:** ఒకపక్క వరదలు, మరోపక్క నెర్రెలిచ్చిన భూములు, ఒకపక్క నదులు పొంగి ప్రజలకు ఇబ్బందులు...మరోపక్క తాగునీటికోసం కటకట. ఇదీ మన దేశంలో నెలకొన్న విచిత్ర పరిస్థితి. ఇలాంటి స్థితిలో మనముందున్న ఒకే ఒక్క పరిష్కారం నదుల అనుసంధానం. దానికి సంబంధించిన అనేక విషయాల సమాహారమే ఈ వ్యాసం.

» **ఒంటరిగా వున్నారా :** ఒంటరితనం మనుషులకు ఓ శాపమే. ఐదుపదుల వయసు దాటాక ఒంటరితనం కలిగించే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. అసలు ఒంటరితనం అంత క్లిష్టమైనదా? దానికి సంబంధించిన నిజానిజాలేంటో చదవండి.

» **భామల అందం :** అందం గురించి ఒక్కొక్కరికీ ఒక్కో అభిప్రాయముంటుంది. అంద మైన భామలు అనగానే మనకు సినీ తారలే గుర్తొస్తారు. ఆ సినీ తారల్లో కొందరు అందం గురించి, వాళ్ళ అనుభవాల గురించి ఏం చెబుతున్నారో చూడండి.

» **ఆల్ ఇన్ వన్ :** ఆరోగ్యానికి మేలుచేసేవాటిలో అరటిపండ్లు ముందుంటాయి. దీనిలో ఉన్నన్ని సుగుణాలు అన్నీ ఇన్నీ కావు. అందుకే మన ఆహారంలో అరటిపండ్లను భాగం చేసు కున్నాం. ఇంతటి విశిష్టమైన అరటిపండ్ల గురించి మరెన్నో వివరాలు చదవండి.

» **కలలకు టైమ్‌లేదు:** సినీ పరిశ్రమలో అడుగిడిన అతికొద్దికాలంలోనే సోనాల్ చౌహాన్ ఎంతో పేరు సంపాదించుకుంది. వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఈ ముద్దు గుమ్మ తనకు సంబంధించిన మరెన్నో విషయాలను చెప్పింది. అవేంటో ఓ లుక్కేయండి. ◇◇

## శీర్షికలు

- 'దైవం' పై తమ విశ్వాసాలు, నమ్మకాల గురించి ప్రముఖులు చెప్పే కంటెంట్ పేజీలోని అద్భుత ఆధ్యాత్మిక కాలమ్.
- మీరు అనుకున్న పనిని అనుకున్నట్లు నెరవేర్చే 'ఇది మంచి సమయం'
- అనగా అనగా... అంటూ మొదలుపెట్టి ఆకాశంలో ఎగిరే స్పుత్నిక్‌ల వరకు అక్షర లక్షల విలువైన విషయాలెన్నో వారం వారం వివరించే చిల్డ్రన్స్ పేజీ 'అనిల్'
- అన్ని సీజన్‌లకు అనువుగా ఇంట్లో చేసుకునే వంటకాల గురించి చెప్పే 'నోరూరగ'
- మోడలింగ్ రంగం నుండే కాకుండా వివిధ నేపథ్యాల నుండి సినిమాలలోకి వచ్చిన అందగత్తెల అంత రంగాల్ని ఆవిష్కరించే 'పర్సనల్ ఎజెండా'
- సూక్ష్మంలో మోక్షంలా, అల్పాక్షరాలలో అనంతార్థంలా ఎలా అన్వేషిస్తే సత్య సాక్షాత్కారం జరుగుతుందో, భగవత్ సాక్షాత్కారం లభిస్తుందో, ఉపనిషత్ సారాలతో పాటు వేదవిజ్ఞానాన్ని, పండుగ పరమార్థాల గురించీ ప్రతి వారం తెలియజెప్పే 'సత్యాన్వేషణ'
- వారం వారం మీ రాశుల స్థితిగతుల గురించి, మీ మంచీ చెడుల గురించి చెప్పే 'వరఫలం'
- ఎవరితోనూ చెప్పుకోలేక, శారీరక మానసిక వ్యధలను మరో మనిషితో పంచుకోలేక, సిగ్గు బిడియంతో మనసు గుట్టు విప్పుకోక మథనపడే స్త్రీ, పురుషుల 'సెక్స్ AND సైకాలజీ'
- వారం వారం ఓ ప్రముఖుడి గురించి విశేషాలన్నీ చదివాక, అప్పుడా ప్రముఖుడి గురించి అడిగే ప్రశ్న 'నేనెవరో తెలుసా!'
- మహిళల అందాల గురించి వారి కట్టూబొట్టూ, వస్త్రధారణ గురించి తెలిపే 'Hello మేడమ్!'
- అన్ని రంగాలలోని మేధావుల గురించిన ఫన్నీ జోక్స్ 'B హ్యాపీ'
- మనల్ని పడీ పడీ నవ్వించి, ఆ నవ్వుకో ట్యూన్ కట్టించే 'బాపు కార్టూన్స్'
- అక్షరాలా అది మీ కొరకే. పేరులోనే ఉందిగా 'ఫర్ U'
- సిల్వర్ స్క్రీన్ ముందు వెనుక 'కదిలే బొమ్మల కబుర్లు' ప్రతి వారం హాట్ టాపిక్స్
- ఘనత వహించిన ప్రసిద్ధులైనవారి 'చివరి రోజుల్లో...' నుంచి నేర్చుకోవలసింది ఎంతో...
- పాఠకులే గన్‌లా పేల్చే ఫన్ ప్రశ్నల సమాధానాల శీర్షిక 'ఈ శీర్షిక మీదే'

## కథలు

- వయసును తగ్గించి, తేనెలూరించి, వెన్నెల కొలనులో స్నానం చేయించి, గుండె ధమనులలో, సిరలలో నరనరాన సర్రున రక్తాన్ని సరఫరా చేయించే హెల్దీ స్టోరీ 'సరసమైన కథ'
- తెలుగువారికి హాస్యమంటే ఆరో ప్రాణం. అందుకే ప్రతి వారం ఓ 'కామెడీ కథ'
- ఇవికాక ఆలోచింపచేసే కథలూ యథాతథం

## సీరియల్స్

- విభిన్నమైన ఇతివృత్తాలతో మిమ్మల్ని ఆకట్టుకుని, వారం వారం చదివించే 'సీరియల్స్'

**ఇలా ఎన్నో ఎన్నెన్నో మీ అందరికీ ఇష్టమైన నవరస సమాహారం సపరివార సమేతంగా చదవాల్సిన స్వాతి సపరివార పత్రిక సాహితీమాత కంఠసీమలో మణిహారం**